


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:24 TUESDAY ,MAY 26,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :24 మంగళవారం, మే 26, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేందప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటం - మిగతా2లో

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి - మిగతా2లో

## పాక్ మధ్య వర్తిత్వం పై భారత్‌కు అభ్యంతరం లేదు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికా-ఇరాన్ శాంతి చర్చల్లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరమూ లేదని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారతదేశంలో ఉన్న రుబియో మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యం లో తాజాగా మీడియాతో మాట్లాడిన రుబియో.. భారత్, పాక్ సంబంధాల గురించి స్పందించారు.'భారత్‌కు పాకిస్థాన్ విషయంలో ఉన్న ప్రధాన - మిగతా2లో

## కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సిజెపి ఫాలోవర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్తాన్, జార్జ్ సోరోస్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సిజెపి ఫాలోవర్లను పాకిస్తాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా - మిగతా2లో



## నీట్ ప్రవేశ పరీక్షా పత్రం లీక్ కేసు సుప్రీం ధర్మాసనం అసహనం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు - మిగతా2లో

## అట్టహాసంగా పద్మ పురస్కారాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. - మిగతా2లో



## బీఆర్ఎస్‌ను తేలుతో పోల్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు


2

- ఆ పార్టీని చెప్పుతో కొట్టి చంపాలని ప్రజలకు పిలుపు
- రైతులను ఆదుకోవడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని విమర్శ
- గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీఎంకు బహిరంగ లేఖ

## బతికుంటే సహాయం సున్నా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో పరిస్థితి చాలా దారుణంగా దిగజారిపోయిందని ఆరోపించారు.ఒక మృతదేహాన్ని కుటుంబ సభ్యులే భుజాలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని - మిగతా2లో



## దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యూరియా, సాగునీరు, కరెంట్ సరఫరా, పండిన పంట కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందన్నారు. రైతులు ఇంత బాధపడటం మొట్టమొదటి సారి చూస్తున్నామన్నారు సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి - మిగతా2లో



## కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

-మొదటిపేజీ తరువాయి

ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఆ వివరాల ప్రకారం, 94 శాతానికి పైగా ఫాలోవర్లు భారతదేశానికి చెందినవారేనని అభిజీత్ తెలిపారు. భారత యువతను పాకిస్తానీయులుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎందుకు ముద్ర వేస్తున్నారని అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ కేంద్ర మంత్రి రిజిజు మరో పోస్టు చేశారు. 'పాకిస్తాన్, జార్జ్ సోరోస్ వర్గాల నుంచి సోషల్ మీడియాలో ఫాలోవర్లను సంపాదించుకోవాలనుకునే వారిపై నాకు జాలి వేస్తోంది. భారతదేశంలో తగినంత జనాభా, 'అత్యంత చురుకైన యువత ఉన్నారు. వారు నిజమైన, విలువైన అనుచరులుగా ఉండగలరు. గుర్తింపు కోసం దేశ వ్యతిరేక శక్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలు నిలిపేశారు.

## పాక్ మధ్య వర్తిత్వం పై భారత్‌కు అభ్యంతరం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఆందోళనలు ఉగ్రవాద సంస్థల గురించే. వాటికి ఇరాన్ చర్చల్లో పాకిస్థాన్ పాత్రతో సంబంధం లేదు. పాక్ భూభాగం నుంచి పనిచేస్తూ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న సాయుధ ఉగ్రవాద బృందాల గురించే ఇండియన్లు ఎక్కువగా మాట్లాడతారు. వారు దాని గురించే ఎప్పుడూ ఆందోళన చెందుతూ ఉంటారు. కానీ ఇరాన్ విషయంలో మధ్యవర్తిత్వం గురించి ప్రస్తావన రాలేదు. దాని గురించి వారు ఫిర్యాదు చేస్తారని నేను అనుకోను' అని రుబియో పేర్కొన్నారు. భారతదేశం అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామి అని, ప్రముఖ వాణిజ్య భాగస్వామి అని రుబియో అభివర్ణించారు. 'ఈ బంధం బలంగా కొనసాగుతుందని నేను భావిస్తున్నాను. ప్రస్తుత అమెరికా పరిపాలన ముగిసేనాటికి రెండు దేశాల మధ్య బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను' అని రుబియో అన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షా పత్రం లీక్ కేసు

-మొదటిపేజీ తరువాయి

నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటు చేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంకోర్టును చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## అట్టహాసంగా పద్మ పురస్కారాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వ కారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌ను తేలుతో పోల్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ విధానాలు వెనక నుంచి కాటు వేసే తేలు లాంటివని, అలాంటి పార్టీని చెప్పుతో కొట్టి చంపాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ శకం ముగిసిందని, ఆ పార్టీ కేవలం కొన్ని మీడియా, సోషల్ మీడియాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. 'సారు.. కారు.. 16' అని ప్రచారం చేసుకున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయిందని రాంచందర్‌రావు విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీ వద్దకు వంద సార్లు వెళ్లి నిధులు తెచ్చుకుంటూ, బయట మాత్రం కేంద్రం సహకరించడం లేదని అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. గతంలో కేసీఆర్ కూడా ఇదే విధంగా వ్యవహరించి ప్రజలతో తిరస్కారానికి గురయ్యారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికొదిలేసిందని రాంచందర్‌రావు మండిపడ్డారు.

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో కూడా చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతిని అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేసి, ఉచిత బస్సు ప్రయాణం వద్దంటూ రెచ్చగొట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లను ప్రభుత్వమే సంస్థకు చెల్లించిందని స్పష్టం చేశారు. మహిళలను బస్సులకు యజమానులను చేయాలనే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చేలా ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగానే జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 553 బస్సులను ప్రారంభించబోతున్నామని సీఎం వివరించారు. ఇదే సమయంలో సొంత చెల్లెళ్లను ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన పరోక్షంగా స్పందిస్తూ, బయటకు వెళ్లగొట్టబడిన చెల్లెలు ఎలా శాపనార్థాలు పెడుతుందో అందరం చూస్తున్నామన్నారు.

# ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

-మొదటిపేజీ తరువాయి

ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ – ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామ చంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు. ఆరునెలల్లో రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాతాలకుంట టన్నెల్‌కు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. 15 నెలల్లో రెండు కిలోమీటర్ల పొడవు టన్నెల్ నిర్మాణం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు చేపట్టిన ఏజెన్సీ, అధికారులను మంత్రి తుమ్మల అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని.. ఇది తన రాజకీయ కోరిక అని వ్యాఖ్యానించారు. తనను ఆశీర్వదించిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నదే తన ఆశయమని ఉద్ఘాటించారు. ఆగస్టు 15వ తేదీలోగా లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 35 సంవత్సరాల క్రితమే డొక్కా సీతమ్మ అక్విడెక్ట్ కట్టామని ప్రస్తావించారు. రైతుల త్యాగానికి ఫలితంగా నష్టపరిహారం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించానని తెలిపారు.

# దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

-మొదటిపేజీ తరువాయి

'ఉత్తమ్ నీది నోరా మోరా.. మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అని చెప్పి ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అనడం ఎంతవరకు సబబు' అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం కాదని.. కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కోటి మెట్రిక్ టన్నుల ధాన్యంలో 70 లక్షలు కొంటే మిగతా ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. తాలు పెడితే తోలు తీస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు 5 కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని విమర్శించారు. రోహిణి కార్తె వచ్చినా కళ్లాల్లోనే ధాన్యం, రైతులు ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటిదాకా ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నదని తెలిపారు. రైతులు గుండెలు బాదుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదంటూ విమర్శలు గుప్పించారు. వరి కుప్పలపైనే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు వదిలారని హరీశ్ రావు తెలిపారు. 'మిషన్ మోడ్‌లో వడ్లు కొనాలని రేవంత్ అంటున్నారు. నీది మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్. నిన్న కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులకు ఆదేశాలు ఇస్తారని రైతులు ఆశించారు. రైతుల ఆశలు నిరాశ అయ్యాయి. 45 రోజుల్లో మొత్తం రైతుబంధు వేస్తానని చెప్పి 60 రోజులు గడిచినా వేయలేదు. రేవంత్ రెడ్డి కేవలం పేపర్ టైగర్ మాత్రమే... దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పిన రకం నువ్వు. ఢిల్లీ ట్రిప్పులు మాని.. లారీల ట్రిప్పులు పెంచు. ఒకటి, రెండు రోజుల్లో మార్పు రాకుండే స్వయంగా నేనే కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నా చేపడతా. వేలాది మంది రైతులతో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లను దిగ్బంధిస్తాం. రాజకీయ విమర్శలు మాని పరిష్కార మార్గాలు చూడండి' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# బతికుంటేే సహాయం సున్నా

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సామాజిక మాధ్యమ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఓ పోస్టు పెట్టారు. పేదల అంతిమయాత్ర కూడా గౌరవప్రదంగా సాగాలని కేసీఆర్ హయాంలో భావించి, మృతదేహాల తరలింపునకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశాయమని కేటీఆర్ గుర్తుచేశారు. అదే మానవత్వం, అదే ప్రజల గౌరవాన్ని కాపాడే పాలన అని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసోందని.. ప్రజలకు అవసరమైన కనీస వసతులను అందించడంలో ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పోస్టర్లు, సభలు, పర్యటనలు, హెలికాప్టర్ల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్నారని, కానీ పేదలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆగ్రహించారు. రాజకీయ కక్షసాధింపులు, విమర్శలు, ప్రచార హోరులోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమగ్నమైందని విమర్శించారు. ప్రజల కష్టాలు, సమస్యలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో పాలన సాగిందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మార్పు ఇదేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ గౌరవాన్ని వీధుల్లోకి లాగడానికే ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారా..? అని నిలదీశారు. నాయకుల పాదయాత్రలకు విలాసవంతమైన బస్సులు, ప్రచారాలకు ప్రభుత్వ వనరులు ఉపయోగించే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, పేదల అంతిమయాత్రకు కనీస గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటన కేవలం ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదని, తెలంగాణ సమాజాన్ని కుదిపేస్తున్న పరిస్థితికి నిదర్శనమని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఓ కుటుంబం తమ బంధువు మృతదేహాన్ని భుజాలపై మోసు కెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కండె వెంకన్న (42) వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృత దేహాన్ని మార్చురీకి తరలించారు. తర్వాత మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేం దుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రైవేటు వాహనం ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆస్పత్రి అధికారులు మార్చురీ వ్యాన్ ఏర్పాటు చేయాలని పలుమార్లు వేడుకున్నారు.

# అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందివ్వాలి

-కొందరికి కాదు..అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలను అమలు చేయాలి.
-ఇందిరమ్మ ఇళ్ల సంఖ్యను పెంచాలి.
-బొంతుపల్లి మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి డిమాండ్..

వీణవంక ప్రతినిధి, మే 25(తెలంగాణ పత్రిక ).

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పెన్షన్ కొందరికి కాదు, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇవ్వాలని బొంతుపల్లి సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచ్ డిమాండ్ చేస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. చదువు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... 2026 జూన్ 2నుండి రాష్ట్రం లో రెండు లక్షల మందికి పెన్షన్, నియోజకవర్గంకు రెండు వేల మందికి ఇళ్ళు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం అర్భాటం చేస్తుంది. కానీ,రాష్ట్రం లో వివిధ రకాల పెన్షన్ కు అర్హత కలిగిన వారు ప్రభుత్వం ప్రకటన చేసిన దానికి మూడు రేట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని అన్నారు. గతం లో ఇలాగే అర్భాటాపు ప్రకటనలు చేసి, ఇందిరా ఆత్మీయ భరోసా, రాజీవ్ యువవికాస పథకాలు ఆధిలోనే నిలిచి పోయాయని గుర్తు చేశారు.చివరిగా ఆగస్టు 2022లో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి దాదాపు పది లక్షల మందికి వివిధ రకాల పెన్షన్స్ ఏక కాలంలో మంజూరు చేయడం జరిగిందని,2022 ఆగస్టు నుండి ఇప్పటి వరకు ఏఒక్కరికి కొత్తగా పెన్షన్ మంజూరు కాలేదని చదువు జితేందర్ రెడ్డి అన్నారు. మూడున్నర ఏళ్ల తరువాత కేవలం రెండు లక్షల మందికి అంటే,12500 పైగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో వార్డులు /డివిజన్లు దాదాపు 2900వరకు ఉన్నాయని ఈలెక్కన, ఒక్కొక గ్రామం, వార్డు, డివిజన్ లలో 10,..12 మందికి మాత్రమే పెన్షన్ వచ్చే అవకాశం ఉందని, అర్హులైన వారిని గుర్తించడం కూడా స్థానిక అధికారులకు కత్తిమీద సామె అని జితేందర్ రెడ్డి అన్నారు.ప్రతి నియోజకవర్గంకు 500 ఇండ్లు రిజర్వ్ చేసి, వివిధ దశలలో నిలిచి పోయిన ఇండ్లకు ఆర్థిక సహాయం చేయాలనే సానుకూల నిర్ణయం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడుతలో నియోజకవర్గంకు 3500 మంజూరి చేసి, రెండో విడుతలో 1500 తగ్గించడం పట్ల అసంతృప్తిని



వ్యక్తం చేశారు. ప్రతీ నియోజకవర్గానికి గతంలో వలె 3500 ఇండ్లు మంజూరు చేయాలనీ బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి డిమాడ్ చేశారు.

# భుజాలపై శవం... ప్రభుత్వ వైద్యం ఎక్కడ..?

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ మే 25 (తెలంగాణ పత్రిక)

భద్రాచలం ఏరియా ఆసుపత్రి నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన హృదయ విదారక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఓ దారుణ ఘటన ప్రజలను కలచివేసింది. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన ఓ వృద్ధుడు మృతి చెందగా, అతని మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు కనీస అంబులెన్స్ సదుపాయం కూడా లేక కుటుంబ సభ్యులు భుజాలపై మోసుకెళ్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. ఓ మనిషి చనిపోయినా కనీస మానవత్వం కూడా చూపించని ఆసుపత్రి యంత్రాంగం వైఖరిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించాల్సిన మృతదేహ వాహనం అందుబాటులో లేకపోవడమా..? లేక ఉన్నా నిర్లక్ష్యంగా తిరస్కరించడమా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చనిపోయిన వ్యక్తి శవాన్ని యువకులు భుజాలపై వేసుకొని రోడ్డుపై తీసుకెళ్తున్న దృశ్యాలు ప్రతి మనిషి మనసును కలిచివేస్తున్నాయి. "ఇదేనా ప్రజల కోసం ప్రభుత్వం చెబుతున్న వైద్య సేవలు..?" అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పేదల కోసం నడవాల్సిన ఆసుపత్రులు నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మారితే ప్రజలు ఎవరిని నమ్మాలనే ప్రశ్న తలెత్తుతోంది. ఇలాంటి ఘటనలు గతంలో ఇతర రాష్ట్రాల్లో జరిగినప్పుడు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసిన వారు, ఇప్పుడు మన ప్రాంతంలోనే ఇలాంటి అమానుష దృశ్యాలు కనిపించడం బాధాకరమని ప్రజలు చెబుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ఆసుపత్రి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



"పేదవాడి ప్రాణానికి, మరణానికీ విలువ లేదా..?" అనే ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ
-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ

పెద్దపల్లి,ప్రతినిధి మే 25 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఒక కలెక్టర్ సూచించారు. గోదావరిఖని చెందిన సువర్ణ గోదావరిఖని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ద్వారా పేషంట్ కేర్ విభాగం క్రింద తనకు పని చూపించినప్పటికీ 15 రోజులలో తొలగించారని తనకు పని తిరిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం.. అప్రమత్తమైన పాత్రికేయులు. వెంటనే చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 26,(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ ప్లాట్ నెంబర్ 45, 46లో ఉన్న అఖిలా ట్రేడర్స్ స్క్రాప్ గోదాంలో సోమవారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా గోదాం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అటువైపుగా వెళ్తున్న పాత్రికేయుల బృందం ఘటనను గమనించి వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. అగ్నిప్రమాద సమయంలో గోదాంలో భారీగా స్క్రాప్ సామగ్రి అట్టలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం కానీ భారీగా ఆస్తి నష్టం కానీ జరగలేదు.ఈ ప్రమాదానికి గల అసలు కారణాలు తెలియాల్సి ఉండగా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా పక్కనే ఉన్న క్రషర్ పాయింట్ కి సంబంధించిన వంటశాల నుండియ అనే ఇతర కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టనున్నట్లు సమాచారం.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్.




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 25

ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లెలో ఘనంగా దేవి చౌడాలమ్మ జాతర

-పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

గొల్లపల్లి మండలం (తెలంగాణ పత్రిక) మే 25



గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీదేవి చౌడాలమ్మ జాతర వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ కుల బంధువులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తుల సందడి మధ్య జాతర ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్నాయి.

## మొబైల్ రికవరీ: బాధితుడికి ఫోన్‌ను అందజేసిన



మంగపేట, మే 25 (తెలంగాణ పత్రిక):

కేంద్ర ప్రభుత్వ మొబైల్ ట్రాకింగ్ విధానం సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు తిరిగి అప్పగించడంలో మంగపేట పోలీసులు మరోసారి చాకచక్యాన్ని ప్రదర్శించారు.

-వివరాల్లోకి వెళ్తే...

వరంగల్ జిల్లా సంగెం ప్రాంతానికి చెందిన గడ్డం హరిబాబు తండ్రి: చిరంజీవిఈ నెల 17వ తేదీన మంగపేట మండలం పరిధిలో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. దీనిపై బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ టీవీఆర్ సూరి పర్యవేక్షణలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంకేతిక విభాగం నిర్వాహకులు ఎన్. సురేష్ (కానిస్టేబుల్ నంబర్ 205) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ ఫోన్ ఉన్న జాడను కనిపెట్టారు.కేవలం కొన్ని రోజుల్లోనే శ్రమించి రికవరీ చేసిన సదరు ఫోన్‌ను, మంగళవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యుడైన అసలు యజమాని గడ్డం హరిబాబుకు ఎస్ఐ చేతుల మీదుగా భద్రంగా అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు హరిబాబు మాట్లాడుతూ.. పోయిందనుకున్న తన ఫోన్‌ను ఇంత త్వరగా వెతికి అందించిన మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరికి, కానిస్టేబుల్ సురేష్‌కి మరియు ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు అధైర్యపడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో లేదా ప్రభుత్వ మొబైల్ ట్రాకింగ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి





రెబ్బెన మే 25 (తెలంగాణ పత్రిక )

రెబ్బెన మండలం పులికుంట గ్రామం జాతీయ రహదారిపై సోమవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో రెబ్బెన పిఎస్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జాడి బాబురావు అక్కడికక్కడే మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ బాపూరావు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా వెనకాల నుండి వచ్చిన కారు అతివేగంగా ఢీకొట్టడంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## జంక్ ఫుడ్ ఆరోగ్యానికి హానికరం



నంగునూరు, మే 25(తెలంగాణ పత్రిక):

జంక్ ఫుడ్(అనారోగ్యకర ఆహారం) తీసుకోవడం వల్ల ఎదుగుతున్న ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుందని నంగునూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త తోట పద్మ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, తల్లిదండ్రులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఎదుగుతున్న పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై జంక్ ఫుడ్ ప్రభావం చూపుతుందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్త తోట పద్మ మాట్లాడుతూ రుచిగా ఉన్నాయని జంక్ ఫుడ్ తీసుకుంటే పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బ తిని చదువులో వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. జంక్ ఫుడ్ తీసుకోవడం తగ్గించి ఆకుకూరలు, చిరుధాన్యాలు వంటి వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వంటల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోషకాహార ప్రతిజ్ఞ చేశారు.

## విద్యుత్ షాక్ తో గృహిణి మృతి

పాపన్నపేట, మే 25:(తెలంగాణ పత్రిక)





విద్యుత్ షాక్ కు గురై ఓ వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముద్దపూర్ గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దపూర్ గ్రామానికి చెందిన పోలీసు పార్వతి (35) సోమవారం ఉదయం కూతురు స్యారీ పంక్షన్ ఉండడంతో అల్మరలో ఉన్న బట్టలు తీసుకునేందుకు వెళ్లగా ఆల్మరా పై ఉన్న విద్యుత్ తీగలను ఎలుకలు కొట్టడంతో విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్ గురై అయి అరవడం తో కుటింబికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేసి మెదక్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలుపడంతో వెంటనే కుటింబికులు పాపన్న పేట పోలుసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి మృతురాలి భర్త రవి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# వడ్ల కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ ఘోర వైఫల్యం

-రోహిణీ కార్తె వచ్చినా కల్లాల్లోనే మగ్గుతున్న ధాన్యం
-వ్యవసాయ కనెక్షన్ చార్జీని రూ.10 వేలకు పెంచిన రేవంత్ ప్రభుత్వం
-మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

నంగునూరు, మే 25(తెలంగాణ పత్రిక):

కేసీఆర్ కృషితో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం వల్లే నర్మెటలో భూమికి బరువయ్యేంత పంట పండింది. బ్రహ్మంగారి కాలజ్ఞానంలో కూడా చెప్పని విధంగా ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి దూకితే జల హారతులు ఇచ్చి, కాళేశ్వరం జల భోజనాలు చేసుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష ఉప నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో జరిగిన పెద్దమ్మ, పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన ఆయన నేరుగా ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దేవాలయంలో రేకుల కోసం రూ. 2.25 లక్షలు, 1400 చదరపు అడుగుల గ్రానైట్ పంపించానని తెలిపారు. కమ్యూనిటీ హాల్, రెండు వరుసల రహదారి, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, బ్యాంకు, రామాలయం, గ్రామ పంచాయతీ భవనం, కంప్యూటర్లతో కూడిన పాఠశాల భవనం, ఆరోగ్య ఉప కేంద్రం, దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల హాస్టల్ నిర్మించి నర్మెటను ఆదర్శ గ్రామంగా మార్చినట్లు చెప్పారు.



**-కాళేశ్వరం నీళ్లతో...**

కాళేశ్వరం నీళ్లతో రైతులు అద్భుతంగా పంటలు పండిస్తే ఆ పంటను కొనడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రోహిణీ కార్తె వచ్చినా ఇంకా వడ్లు కల్లాల్లోనే ఉంటున్నాయని వాపోయారు. వడ్లలో తేమ 10 శాతం మాత్రమే ఉన్నప్పటికీ బియ్యపు మిల్లుల యజమానులు కొర్రీలు పెడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. బస్తాకు 2 కిలోలు ఎక్కువ అడుగుతూ రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. ఏ-గ్రేడ్ వడ్లను బీ-గ్రేడ్ కింద కొంటూ ఎకరాకు రూ. 600 నుంచి రూ. 700 వరకు రైతులు నష్టపోయేలా చేస్తున్నారని చెప్పారు. కొత్తగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కు రూ.అయిదు వేలను రూ. 10 వేలకు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా, డీఏపీ తదితర ఎరువుల ధరలు పెంచుతూ రైతులపై భారం మోపుతోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువులు సరిగ్గా ఇవ్వక రైతులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. "రైతుబంధు కూడా ఇంతవరకు సరిగ్గా వేయలేదు" అని విమర్శించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వంలో మత్స్యకారులకు వలలు, వాహనాలు ఇచ్చి, ఏటా క్రమం తప్పకుండా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా చెరువుల్లో చేప పిల్లలు వెయక మత్స్యకారుల పొట్టకొడుతోంది" అని విమర్శించారు. "రైతులను ఇబ్బంది పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, రైతుల పంటలన్నీ కొనుగోలు చేసి, రైతుబంధు వేసేలా పాలకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాను, అమ్మవారి దయతో మళ్లీ అందరికి మంచి రోజులు వస్తాయని కోరుకుంటున్నాను"అని పేర్కొన్నారు

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

-లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

చండూర్ తెలంగాణ పత్రిక మే 25

చండూరు సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు 3,85,500/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు కౌన్సిలర్లు అందరు కలిసి 13 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కృషితో అనేకమంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేష్, నల్ల సత్యనారాయణ, ఇరిగి వెంకటేశం, పన్నాలు లింగయ్య,పందుల సత్యం, గంట యాదయ్య,మాస కృష్ణ, జూలూరు వెంకటేశం,లతీఫ్, ఏకాలపు ఆంజనేయులు, ఇరిగి శంకర్, రావిరాల రాజు, బుషిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అలీ తలాబ్ చెరువులోకి మురుగునీటి కలయిక నిలిపివేయాలి

-ఉప కమిషనర్‌కు ఎంసిపిఐ(యు) వినతి పత్రం

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి మే 25, (తెలంగాణ పత్రిక)

ఎంసిపిఐ(యు) హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం అల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్‌ను కలిసి అలీ తలాబ్ చెరువులోకి మురుగునీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అలీ తలాబ్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెరువులోకి నేరుగా మురుగునీరు వదలడం వల్ల పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ప్రాంతంలో ఎస్టీపీ లైన్ అందుబాటులో ఉన్నప్పటికీ, కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురుగునీరు శుద్ధి కేంద్రానికి మళ్లించకుండా నేరుగా చెరువులోకి చేరుతోందని ఆరోపించారు.దీంతో చెరువు నీరు పూర్తిగా కాలుష్యానికి గురై దుర్వాసన వెదజల్లుతోందని, దోమల పెరుగుదల అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు వైరల్ జ్వరాలు, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రకటనలు చేస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్ట కరమని విమర్శించారు. వెంటనే మురుగునీటి ప్రవాహాన్ని నిలిపివేసి, ఎస్టీపీ లైన్‌కు అనుసంధానం చేసి చెరువును కాలుష్యం నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే స్థానిక ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీధర్ పంతులు, హైదర్ నగర్ డివిజన్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.




## వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ విజయవంతం





-వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల ప్రతిభను వికసింపజేసిన ఈ సమ్మర్ క్యాంప్ అందరికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుంది
-ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 25 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 11న ప్రారంభమైన సమ్మర్ క్యాంప్ సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారి మానసిక--శారీరక వికాసానికి తోడ్పడటమే శిబిరం లక్ష్యమన్నారు.సమ్మర్ క్యాంప్‌లో ఆటలు, యోగా, కరాటే, నృత్యం, సంగీతం వంటి కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాన్స్ మాస్టర్ చింటూ, కరాటే మాస్టర్ నైనిషా, యోగా టీచర్ అనంత రెడ్డి, మ్యూజిక్ టీచర్ చంద్ర గౌడ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ శిబిరం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావన వంటి విలువలను అలవర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విజయ్ మోహన్ రాజ్, ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం

పాపన్నపేట, మే 25:(తెలంగాణ పత్రిక)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైనట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల ఓ యువకుడు ఫ్రెంచ్‌కట్ గడ్డంతో, రెండు జతల బట్టలున్న బ్యాగుతో ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనం కోసం వచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం చెక్‌డ్యాం వద్ద స్నానం చేయడానికి నీటిలోకి దిగిన యువకుడు ప్రమాదవశాత్తు మునిగిపోయినట్లు సమాచారం. చెక్‌డ్యాం ఒడ్డున బట్టలు, బ్యాగు కనిపించడంతో అనుమానం చెందిన స్థానికులు వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గజఈతగాళ్ల సహాయంతో నీటిలో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ ఎలాంటి వివరాలు లభించలేదు. అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి ఫోటో ఆధారంగా ఎవరైనా గుర్తిస్తే పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ (87126 57920), మెదక్ రూరల్ సీఐ జార్జ్ (87126 57916)లను సంప్రదించాలని పోలీసులు కోరారు.



# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి





-బీజేపీపై కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు మాట్లాడంలేదు..?

-ధాన్యం, మక్కజొన్నల కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు.. ?

-జగిత్యాల జిల్లా కేంద్రంలో పెట్రోల్ డీజిల్ ధర పెంపుపై నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి..

జగిత్యాల మే 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వంపెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

-ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు పట్టించుకోవడంలేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడి పెట్రోల్,డీజిల్ ధరల విషయం మాట్లాడలేదని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ మరియు పచ్చిమబెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు



దూరంగా ఉండాలని పిలుపు నిచ్చిందని దీని అర్థం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చని మంత్రి అడ్లూరి అన్నారు. రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగాఉన్న బీఆర్ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, జీవన్రెడ్డిలు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడం లేదని మంత్రి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి ధాన్యం కొనుగోలు, మక్కల కొనుగోలుపై లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న ఎఫ్ సీ ఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్ట్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలతో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపాల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-300 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరి యంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 300 వచ్చాయి.

-సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాజేందర్ రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 9 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 12 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

మంగపేట, మే 25 (తెలంగాణ పత్రిక):





మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. కవ్వాలకుంట పరిధిలో గల వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి, అందులోని విలువైన కాపర్ తీగలను (రాగి వైర్లను) దొంగిలించిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. కమలాపురం శివారులోని గంజి సాంబయ్య (లేట్), ఉడుగుల సాంబయ్య అనే రైతులకు చెందిన పొలాల వద్ద ఈ ఘటన జరిగింది. నిన్న రాత్రి సమయం చూసి దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందకు పడదోశారు. ఆ తర్వాత దానిని పగలగొట్టి లోపల ఉండే విలువైన కాపర్ వైర్లను దొంగిలించుకొని పరారయ్యారు. సోమవారం ఉదయం రైతులు ఎప్పటిలాగే తమ పొలాల వద్దకు వెళ్లగా.. ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయి ఉండటం గమనించారు. దగ్గరకు వెళ్లి పరిశీలించగా, అందులోని కాపర్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.. ఈ చోరీ ఘటనపై బాధిత రైతులతో పాటు స్థానిక రైతులు హేమ చలపతిరావు, కరెంటు మల్లయ్య, కదురు మల్లేష్, భూక్యా రాజు, గాజర్ల సంతోష్ కలిసి స్థానిక పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. రాత్రి వేళల్లో పొలాల వద్ద నిఘా పెంచాలని, దొంగలను త్వరితగతిన పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

-మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్

ముధోల్: 25మే(తెలంగాణ పత్రిక)



ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని అష్ట, వడ్తల్ గ్రామాలకు చెందిన సర్గుల పోశెట్టి, శివశక్తి, సుధా రాణి లకు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను భైంసా పట్టణంలో ఆయన అందజేశారు. బాధితులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేస్తున్నట్లయితే చెక్కులను అందించేందుకు కృషి చేస్తానన్నారు .సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చెక్కుల మంజూరుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, నాయకుల ప్రేమ్ నాథ్ రెడ్డి తోపాట్ తదితరులున్నారు.

## దాహార్తి తీరుస్తున్న జనత ఆటో యూనియన్ చలివేంద్రం

ముధోల్: 25మే(తెలంగాణ పత్రిక)



రోజురోజుకు భానుడి తీవ్రతతో ప్రజలు సతమతమవుతున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద జనత ఆటో యూనియన్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. ఎండ తీవ్రత 46 డిగ్రీలు ఉన్న చల్లని తాగునీటిని ఆటో యూనియన్ సభ్యులు అందజేయడం ఎంతో అభినందనీయం. ఆటో యూనియన్ సభ్యులు రోజుకు సుమారు 40 డబ్బాలు (చల్లని) నీటిని అందించడంతో జిల్లా కేంద్రానికి ఆయా మండలాల నుండి ఇతర అవసరాలకు వచ్చే ప్రజలు దాహం తీర్చుకుంటున్నారు. సొంత డబ్బులతో తాగునీటిని అందించడం ఎంతో సంతోషంగా ఉందని జనత ఆటో యూనియన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాసిర్ ఖాన్, సయ్యద్ జావిద్, అర్షద్, సాదిక్ తోపాటు తదితరులున్నారు.

## నిరాదరిస్తున్న కొడుకులపై తండ్రి ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల మే 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చాడ కిషన్ (70) అనే వృద్ధుడు పెద్ద కొడుకు వంశీ కృష్ణ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నా, చిన్న కొడుకు రామకృష్ణ రైస్ మిల్లు లో గుమస్తాగా పని చేస్తున్నా తల్లి దండ్రులను పోషించడం లేదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ప్రజావాణిలో కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ బి.రాజా గౌడ్ కు,ఆర్డీవో కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి లో ఏవో కోట వసంతలకు ఫిర్యాదు చేశారు.కాగా ఆ వృద్ధుడు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో విలేకరుల కు తన గోడు వినిపించారు. పోషణ వైద్య ఖర్చులు ఇవ్వాలని పెద్ద కొడుకు ను అడిగేతే పెద్ద కొడుకు, పెద్ద కోడలు మా వృద్ధ తల్లి దండ్రులను నానా వేధింపులకు గురిచేస్తున్నారని, ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద తమకు ప్రతి నెల రూ.పది వేయిలు ఇప్పించాలని, చిన్న కొడుకు రైస్ మిల్లు లో తక్కువ జీతం తో పని చేస్తున్న కారణం గా అయన స్థోమత మేరకు పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కోరారు. వృద్ధుడి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, బాలయ్య తది తరులున్నారు.

## చేగుంట పట్టణ కేంద్రంలో సబ్సిడీ జీలుగు విత్తనాలు



**చేగుంట మే 25 (తెలంగాణ పత్రిక)**

చేగుంట పట్టణ కేంద్రం లోని ఆగ్రోస్ 2 రైతు ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సబ్సిడీ పచ్చిరొట్టె, జీలుగు విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెహమ్మద్ ముజామిల్, షాప్ యజమాని అల్లం శ్రీకాంత్ యాదవ్, ఊరడి యాదగిరి యాదవ్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి




**ముధోల్: 25మే(తెలంగాణ పత్రిక)**

అంగన్వాడి కేంద్రాలకు వచ్చే బాలింతలు సమతుల్య ఆహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని అష్ట సర్పంచ్ రావుల లావణ్య – శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా అంగన్వాడి కేంద్రంలో తయారుచేసిన న్యూట్రిషన్ ఫుడ్ ను బాలింతలకు, చిన్నారులకు సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యూట్రిషన్ ఫుడ్ తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉండడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అన్ని పోషకాలతో కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం అధిక నూనె, కొవ్వు పదార్థాలను తీసుకోకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, అంగన్వాడి టీచర్ దమయంతి, సంగీత, దేవిక, ఆయా సుజాత, వీడీసీ అధ్యక్షులు కనకాపురం ముత్యంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్లలో మందుబాబుల వినతి పత్రం వైరల్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుతం మద్యం ధరల పెంపుపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను 20 నుంచి 30 శాతం వరకు పెంచే యోచనలో ఉందన్న ప్రచారం వెలువడడంతో జిల్లాలోని మద్యం ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు మందుబాబులు ఏకంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం రాసి తమ గోడును వెల్లడించడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.తెలంగాణలో ఇప్పటికే మద్యం ధరలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అధికంగానే ఉన్నాయని, ఇలాంటి సమయంలో మరోసారి ధరలు పెంచితే సామాన్యులపై మరింత భారం పడుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. రోజువారీ కూలీలు, మధ్యతరగతి ప్రజలపై ఈ పెంపు తీవ్ర ప్రభావం చూపుతుందని, ప్రభుత్వం నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు.అలాగే మద్యం ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం అధికారికంగా కార్యాలయానికి చేరిందా లేదా అన్నది స్పష్టత లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.నెటిజన్లు ఈ లేఖపై భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు దీనిని ప్రజాస్వామ్య పద్ధతిలో చేసిన నిరసనగా అభివర్ణిస్తుండగా, మరికొందరు సరదాగా ట్రోల్స్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. "మందు కోసం కూడా వినతి పత్రాలా?" అంటూ కొందరు కామెంట్లు చేస్తుండగా, "ధరల పెంపు నిజంగా ప్రజలపై ప్రభావం చూపుతోంది" అని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.మొత్తానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలో మందుబాబులు రాసిన ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి

-అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని, అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు. రైస్ మిల్లులు, గోదాంలు, అపెరల్ పార్క్ లో హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి.. పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని, సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా



వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు





-ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్, వాటర్ ఫ్లాస్క్లు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల మే 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి**

జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్ మరియు వాటర్ ఫ్లాస్క్లను పంపిణీ చేశారు.

-ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ..

ప్రస్తుతం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరియు జాతీయ రహదారుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఎండ తీవ్రత కారణంగా కలిగే డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, అలసట వంటి ఆరోగ్య సమస్యల నుండి సిబ్బందిని రక్షించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై వాహన రాకపోకలను క్రమబద్ధీకరించడం మాత్రమే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణలో కూడా వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాంటి సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడటం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది తరచూ నీరు తాగుతూ శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని సూచించారు. అవసరమైతే కొద్దిసేపు నీడలో విశ్రాంతి తీసుకోవాలని, ఎండ తీవ్రతను నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ప్రజల సేవలో ముందుండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మరింత సమర్థ వంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, సుప్రియ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ట్రాఫిక్ సిబ్బంది జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బీరప్ప దేవాలయం ప్రారంభోత్సవం





-ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోచారం.

**పోతంగల్ తెలంగాణ పత్రిక మే 25.**

పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. దేవాలయానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయంలోని ప్రత్యేక పూజలు చేసిస్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి దేవాలయం కురుమ కులస్తులందరూ అందరూ కలిసి ఆలయ నిర్మాణం చేపట్టి ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాలలో నూతన దేవాలయాలు నిర్మించుకొనిదైవ సన్నిధిలో పూజలు చేస్తూ దైవభక్తిలో నడుచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామాలలో యువత దైవభక్తిని పెంపొందించుకొని భక్తి మార్గంలో నడిచే విధంగా తల్లిదండ్రులు పిల్లలకు యువకులకు ప్రోత్సహించాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెన్నూరీ రామిరెడ్డి పోతంగల్ కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సాజి పటేల్ బర్ల మధుకర్ కొత్తపల్లి సర్పంచ్ పుప్పాల గంగారం మాజీ జెడ్పిటిసిలు పుప్పాల శంకర్, శంకర్ పటేల్ మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాజీ సర్పంచులు ఏజాజ్ ఖాన్ పత్తి లక్ష్మణ్ వర్ని శంకర్ దిలీప్ కుమార్, కుర్మ సంఘ సభ్యులు హనుమాన్లు నడిపి నల్గొండ పీరుగోండ సాయిలు చిన్న పేరుగోండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**తానూర్, మే 25 (తెలంగాణ పత్రిక)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తానూర్ మండల కేంద్రము లోని ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సూపర్ వైజర్ నిఖిత ,మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు సమతుల్య ఆహారం, పోషకాహార ప్రాధాన్యత, పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రమాణం చేయించి, కుటుంబ సభ్యులు పిల్లల ఆరోగ్యం, విద్య, శుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పాలు, గుడ్లు, పండ్లు,



ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి పోషకాహార పదార్థాల వినియోగంపై వివరించారు.ఉప్పు, చక్కెర, నూనె, వాడకం తగ్గించాలని సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల్లో పోషకాహార



లోపం నివారణకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని తెలియజెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టిచర్ల ,అంగన్ వాడి సిబ్బంది, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువల సవరణ సమావేశం విజయవంతం

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 25**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మార్కెట్ విలువల సవరణలపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం నేడు విజయవంతంగా ముగిసింది.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యశీలో జరిగిన ఈ సమావేశానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు హాజరై మార్కెట్ విలువల పునర్విమర్శపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ నెం.41, రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ,ప్రకారం భూ మార్కెట్ విలువల సవరణకు సంబంధించిన మార్గదర్శకాలు, పట్టణ,గ్రామీణ ప్రాంతాల వర్గీకరణ, వ్యవసాయ వ్యవసాయేతర భూముల విలువల నిర్ణయం, ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న ఆస్తుల ప్రత్యేక విలువల నిర్ణయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. అదనంగా, పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ ప్రాంతాలలో మార్కెట్ విలువల నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కమిటీల బాధ్యతలు, విధానాలు స్థానిక స్థాయిలో అనుసరించాల్సిన చర్యలపై అధికారులకు అవగాహన కల్పించబడింది. జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ పరిధుల్లో భూముల ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను పరిశీలించి పారదర్శకంగా ప్రజలకు అనుకూలంగా మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించబడింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత , ఆర్డీవోలు మధుసూదన్, నరసింహ రావు, జీవాకర్ రెడ్డి, జిల్లాలోని అందరు తహసీల్దార్లు, ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

**-డీఎంఈ కార్యాలయం వద్ద ధర్నాకు తరలివెళ్లిన సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని డీఎంఈ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముశం రమేష్ మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని కార్మికులు పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కాంట్రాక్టర్ వ్యవస్థలో కార్మికులపై తీవ్ర దోపిడీ జరుగుతోందని, కార్మికుల జీతాల నుంచి పీఎఫ్ పేరుతో డబ్బులు కట్ చేస్తున్నప్పటికీ సంబంధిత ఖాతాల్లో జమ చేయకుండా మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాలు ప్రభుత్వానికి తెలిసినా కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే కార్మికులు తక్కువ జీతాలతో కుటుంబాలను పోషించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కనీస వేతనాలు అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం సదానందం, గోడిశాల తిరుపతి, ఎర్ర రమేష్, తడగొండ విజయ్‌కుమార్, పండుగ వెంకటేష్, మచ్చ కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు వ్యాఖ్యలు సిగ్గుచేటు

**-తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రజల ఆశయాలను నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బీఆర్ఎస్‌పై విమర్శలు చేసే ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిన బీజేపీ నాయకులు ఇప్పుడు తెలంగాణపై విషప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా విస్మరించిన కేంద్ర ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిన బీజేపీకి తెలంగాణ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియకుండా మాట్లాడే నాయకులు ముందుగా తమ పార్టీ వైఫల్యాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రజలు బీజేపీ మోసపూరిత రాజకీయాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇకపై బీఆర్ఎస్ పార్టీపై అసభ్యకర వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు కొనసాగిస్తే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే ప్రతి ప్రయత్నాన్ని విద్యార్థి, యువజన శక్తితో తిప్పికొడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, కోడం వెంకటేశం, మల్యాల ప్రవీణ్, ఎస్.కె. అక్రమ్, నవీన్ రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన ముడుపు మల్లారెడ్డి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడు ముడుపు మల్లారెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి మల్లారెడ్డిని ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ముడుపు మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువీన్ యాదవ్ సహకారంతో కోరెం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు అజయ్, పులి హన్మాండ్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## నర్సింగాపూర్ లో ఘనంగా ప్రారంభమైన యోగా శిక్షణ తరగతులు



**వీణవంక ప్రతినిధి, మే 25( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్ర దేవాలయ కమిటీ హరిహర క్షేత్రం నర్సింగాపూర్ పోషక సమితి మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వీణవంక వారి ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాలు తేదీ25-05-2026 నుండి తేదీ05-06-2026 వరకు నిర్వహించబడును. యోగా శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించిన అనంతరం ఉదయం 06-00 గంటల నుండి 07-00 గంటల వరకు హరిహర క్షేత్ర దేవస్థానం నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో గ్రామానికి అందించాలని కోరడం జరిగింది. గ్రామ ప్రజలు ట్రస్ట్ సభ్యులకు దేవాలయ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్లారెడ్డిపేట అల్మాస్‌పూర్ గ్రామంలో కారుపై భారీ వృక్షం పడిన ఘటన



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో సోమవారం ఉదయం భారీ వృక్షం ఒక్కసారిగా కూలి ఓ కారుపై పడింది. గ్రామంలో రహదారి పక్కన నిలిపి ఉంచిన కారుపై చెట్టు విరిగి పడటంతో వాహనం తీవ్రంగా దెబ్బతిన్నది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల కురిసిన వర్షాలు మరియు ఈదురుగాలుల కారణంగా చెట్టు బలహీనపడినట్లు తెలుస్తోంది. ఘటన సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైందని గ్రామస్థులు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానిక ప్రజలు, గ్రామ యువకులు కలిసి చెట్టు కొమ్మలను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా అనంతరం పరిస్థితి సాధారణమైంది. గ్రామంలో పాత వృక్షాలు ప్రమాదకరంగా మారుతున్నాయని, అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ఎండిపోయిన చెట్లను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వేములవాడలో హిమాన్ష్‌కు బీఆర్ఎస్ నేతల ఘన స్వాగతం





**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనయుడు హిమాన్ష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేములవాడలోని భీమేశ్వర సదన్, మైత్రి నిలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు హిమాన్ష్‌ను ఆత్మీయంగా ఆహ్వానించాయి. పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం హిమాన్ష్ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థం ఆలయానికి వెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు.హిమాన్ష్ రాకతో వేములవాడలో బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఆలయ పరిసరాల్లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

**-41 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ మహేష్ బి. గితే**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక

ప్రజల వద్ద నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 41 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగాఎస్పీ మహేష్ బి. గితే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వినతులు, ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులకు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందించే విధంగా సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటి పరిష్కారం వేగవంతమవుతుందని ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

## వడ దెబ్బతో మాజీ ప్రభుత్వ ఉద్యోగి మృతి

శంకర పట్నం, మే 25 , తెలంగాణ పత్రిక.



శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామంకు చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి భగవాన్ రెడ్డి ఎండ తీవ్రతకు గురై వడదెబ్బ కారణంగా సోమవారం అకాల మరణం చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భగవాన్ రెడ్డి మృతి పట్ల గ్రామ ప్రజలు, స్నేహితులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అయ్యవారిపేట గ్రామైక్య సంఘ బిల్డింగు కు భూమి పూజ

వాజేడు తెలంగాణ పత్రిక ప్రతినిధి కీసరి ప్రసాద్ , మే 25.



వాజేడు మండల కేంద్రంలోని , వాజేడుమండల సమైక్య, ఏ .పి. ఎం ,సతీష్ గారు,ఆదేశాల మేరకు మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివో భవనాలు, ముమ్మర్గ భూమి పూజ ఏర్పాట్లు. అయ్యవారిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అయ్యవారిపేట గ్రామం, నికి,మన తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన గ్రామైక్య సంఘ బిల్డింగు, అయ్యవారిపేట గ్రామ సర్పంచ్ మడకం బెనినీ, ఉప సర్పంచ్ ,కె సర్వేశ్వరరావు, యొక్క బిల్డింగ్ స్థలానికి భూమి పూజ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా, గ్రామైక్య సంఘ భవనాలు , మహిళా సంఘాల సమావేశం కొరకు, శిక్షణ కార్యక్రమాలు కూడా యొక్క బిల్డింగ్ను ఉపయోగించుకోవచ్చని మన గ్రామానికి చాలా అవసరమని తెలియజేయడం జరిగింది. కార్యక్రమానికి గ్రామ పెద్దలు ,Serp క్లస్టర్ కోఆర్డినేటరు, పి సత్యనారాయణ ,వార్డ్ మెంబర్స్, ఓబీలు, వివో ఏ. పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో మహిళా వారోత్సవాలు

చండూర్ తెలంగాణ పత్రిక మే 25



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక PHC లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, తీసుకునే ఆహార పదార్థాల గురించి జంక్ ఫుడ్స్ తినవద్దని, చక్కెర పదార్థాలు తక్కువగా తీసుకోవాలని,ఉప్పు తక్కువగా తీసుకోవాలని సూచించారు. రోజుకు కనీసం 7-8 గంటలు నిద్రపోవాలని, పెద్దలు 30- 60 నిమిషాలు, పిల్లలు 60 నిమిషాలు వ్యాయామం చేయాలి.అదేవిధంగా కిశోర బాలికలకు హెచ్ బి టెస్టులు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్- యాదమ్మ, డాక్టర్ - ఆధ్యా బ్లేస్సి,హెల్త్ సూపర్వైజర్ విజయ కుమారిమేడం , ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మిర్యాలగూడ ప్రతినిధి//మే 25:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సాధికారత వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ 8, 9వార్డులలో ఆడపడుచులకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వం, పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. నేడు పట్టణంలోని మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే మన ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా నుంచి మహిళల, పేదల సంక్షేమమే లక్ష్యంగా సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. అంతేకాదు సహకారక సంఘాలలో పనిచేసే మహిళలకు వడ్డీ లేని రుణాలను 5లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచింది అని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానుంది అని అన్నారు. అర్హులైన ప్రతి మహిళకూ ఈ సంక్షేమ పథకాలు అందేలా శాసనసభ్యుడిగా నేను మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ఆంగోత్ చక్రి, 9వ వార్డు కౌన్సిలర్ ఔట శ్రీను, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వారోత్సవాల్లో పోషకాహార అవగాహన కార్యక్రమం






**-అంగన్వాడీ కేంద్రాల్లో ప్రదర్శనలు, వంటల పోటీలు, ఆరోగ్య పరీక్షలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార అవగాహన కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు నిర్వహించారు. ఇందులో భాగంగా అంబేద్కర్ నగర్ పీహెచ్‌సీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ రాజం హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ జీందం కళా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, మెప్మా ఏఓ మిర్జా సహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.అదేవిధంగా సీడీపీఓలు ఉమారాణి, సౌందర్య, సుచరిత, డీ-హబ్ కోఆర్డినేటర్‌రోజా, సఖి అడ్మిన్ మమత, సూపర్వైజర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్ ఆధారిత ఆహారాలు, అంగన్వాడీ కేంద్రాల్లో తయారుచేసే పోషకాహార వంటకాల ప్రదర్శన ఆకట్టుకుంది. పిల్లల తల్లిదండ్రులతో వంటల పోటీలు నిర్వహించి పౌష్టికాహార వంటకాల ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం, జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీలకు ఏఎన్‌సీ చెకప్‌లు, ఎనీమియా పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. కార్యక్రమం ముగింపులో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహిస్తూ కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

# ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

వాజేడు తెలంగాణ పత్రిక ప్రతినిధి మే 25,




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం సర్పంచ్ పూనం విజయబాబు గారి సమక్షంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ నవీన్ గారి అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 25/5/2026ఈరోజు వాజేడు మండలం కృష్ణాపురం గ్రామంలో. పి యు పి ఎస్ స్కూల్ నందు పేరూరు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ శిబిరం నందు 117 మందికి ఈ యాక్సెసరీ తీయడం జరిగింది. అందులో 32 మంది ,టీబీ మరియు టీబీ యేతర అనుమానితులను గుర్తించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ ఆర్ బి ఎస్ కే మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. జిల్లా క్షయ నివారణ అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోనీ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్యాంప్ లో ముఖ్యంగా దయాబెటిక్, హైపర్ టెన్షన్,జ్వరం, దగ్గు, ఇతర వ్యాధులు కలిగిన ప్రతిఒక్కరు చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ లో పాల్గొన్నారు .ఆధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీ తో 5 నిమిషాలలో ఎక్స్ రే పరీక్ష పూర్తవుతుందనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో. హెచ్ ఈ.వో . పి వేణుగోపాల్ కృష్ణ టి .యు వెంకటాపురం ఎస్ .టి .ఎస్ . వెంకటేశ్వర్లుగారు ఎక్స్ రే టెక్నీషియన్ లకన్ గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది హెచ్ .ఎసుమలత, తిరుపతి, ఆశ వర్కర్స్ , RBSK ఆర్బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, గ్రామ యువత సహకారం ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# పండుగ వాతావరణంలో ఐఎంఎస్ భవనాలకు సీఎం శంకుస్థాపన

**-103 ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలకు (వర్చువల్) శ్రీకారం**
**-13 అంగన్వాడి కేంద్రాలకు (వర్చువల్) ప్రారంభోత్సవం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 25, తెలంగాణ పత్రిక





రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి (వర్చువల్) విధానంలో పండుగ వాతావరణంలో శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాలలి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణాలకు (వర్చువల్) విధానంలోశంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, మహిళా సమాఖ్య ల సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో 103 ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (వర్చువల్) విధానంలో శంకుస్థాపన చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే 13 నూతన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి కాగా, వాటిని వర్చువల్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి







**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు.**
**-వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి.**
**-డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి.**
**-యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 25

ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అంకిత్,దివాకర్ టిఎస్, , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని అన్నారు .1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు.2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని అన్నారు .రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ



సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు.భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని అన్నారు . వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏ భవన నిర్మాణానికి భూమి పూజ



తానూర్:25మే(తెలంగాణ పత్రిక)

మండలం లోని ఖర్బాలా గ్రామంలో సోమవారం సర్పంచ్ ఎం. తానాబాయి రూ,,10 లక్షలతో మంజూరైన వీవోఏ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కార్యకలాపాల నిర్వహణకు ప్రత్యేక భవనం అవసరమని, అందుకే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో భవన నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు .కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతాబాయి,వీవోగ్రామ అధ్యక్షురాలు రేఖబాయి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీలో డాక్టర్లకు కాసులు కురిపిస్తున్న మున్సిపాలిటీ మ్యాన్ హోల్స్

**-మిర్యాలగూడలో కమిషన్ మ్యాన్ హోల్**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 25:(తెలంగాణ పత్రిక):-



ఇక్కడ డాక్టర్ల ఫీజులు,బ్రోకర్ల కమిషన్లే కాదు మున్సిపాలిటీ మ్యాన్ హోల్స్ కూడా ప్యాకేజీ లో భాగమేనేమో! ఒక పక్క రోడ్డు మీద గుంతలు ఉంటేనే హాస్పిటల్స్ కి గిరాకీ అనుకుంటే వీళు ్ళ ఏకంగా ఆసుపత్రి ముందే మ్యాన్ హోల్ తెరిచి మరీ వెల్‌కమ్ బోర్డు పెట్టారు. రోగి నేరుగా లోపలికి రావక్కర్లేదు, ఆ మ్యాన్ హోల్‌లో పడితే చాలు అంబులెన్స్ వాడే నేరుగా ఐసీయూలో దించుతాడు. స్మార్ట్ సిటీ కాదు ఫ్రాక్చర్ సిటీ. ఇది డాక్టర్ కాలనీ కాదు. ఆసుపత్రుల కోసం అధికారులు డిజైన్ చేసిన ఫ్రాక్చర్ జోన్ నడిచేటప్పుడు కాస్త అటు ఇటు చూశారో కాలు విరగడం పక్కనే ఉన్న ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం క్షణాల్లో జరిగిపోతాయి. పాలకుల సాయంతో నడిచే పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ అంటే ఇదేనేమో ప్రజల నడుములు విరిచి కార్పొరేట్ జేబులు నింపే సరికొత్త బిజినెస్ మోడల్. మున్సిపాలిటీ వారి ‘ఉపాధి హామీ పథకం “సినిమాలో పంచర్ షాప్ వాడు రోడ్డు మీద మేకులు చల్లితే వాడి ఒక్కడికే లాభం. కానీ ఇక్కడ అధికారులు తెరిచి ఉంచిన మ్యాన్ హోల్ వల్ల బ్రోకర్లకు కమిషన్, ఆసుపత్రులకు కలెక్షన్, మున్సిపాలిటీకి మామూళ్లు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, హాస్పిటల్స్ కి ఉపాధి కల్పించడంలో మన అధికారుల శ్రద్ధ నిజంగా అమోఘం. అంతా లింక్’ బిజినెస్!”సందు నిండా హాస్పిటల్స్ ఉన్నాయి సరే మరి పేషెంట్లు రావాలిగా? అందుకే అధికారులు ఈ ‘మ్యాన్ హోల్’ రూపాంతరం సృష్టించారు..రోడ్డు మీద వెళ్లేవాడు కాస్త ఏమరపాటుగా ఉంటే చాలు. కింద పడటం ఖాయం, నడుము విరగడం ఖాయం, పక్కనే ఉన్న హాస్పిటల్ కి గిరాకీ అవ్వడం ఖాయం. ఎంత పక్కా ప్లానింగ్ బ్రదర్! ఈ సీన్ నల్గొండ జిల్లా మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీ ఇక్కడ తెరిచింది మ్యాన్ హోల్ కాదు. ఆసుపత్రుల కలెక్షన్ కౌంటర్ నడిచేటప్పుడు కింద చూసి నడవండి లేదంటే నెక్ట్స్ సీన్ ఆసుపత్రి బెడ్ మీదే “అంబులెన్స్ ల కంటే ముందే బ్రోకర్లు వాలుతున్నారు అంటే అక్కడ మ్యాన్ హోల్ ఎంత పర్‌ఫెక్ట్‌గా పని చేస్తుందో అర్థం చేసుకోవచ్చు.

# మహిళల ఆర్థిక ప్రగతికే మున్సిపాలిటీ ప్రాధాన్యత చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్





జగిత్యాల మే 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల మున్సిపాలిటీ మెప్మా (మెప్మా ) విభాగం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ లో భాగముగా ఏర్పాటు చేసిన పట్టణ మహిళా సమావేశం స్థానికంగా ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్‌గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘాల బలోపేతం, లీడర్ల మార్పిడి, మరియు ‘ఇందిరా మహిళా శక్తి ప్రగతి’ ఆడిట్ నివేదికలపై చర్చించారు. ఐదు సూత్రాలు పాటిస్తున్న ఉత్తమ సంఘాలను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటా తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందిస్తూ ‘స్వచ్ఛ జగిత్యాల’గా మార్చాలని కోరారు. చదువు రాని మహిళలకు ‘ఉల్లాస్’ ప్రోగ్రామ్ ద్వారా అక్షరాస్యత నేర్పి, పరీక్షలు రాయించడం పట్టణానికే గర్వకారణమని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ‘మహాలక్ష్మి’ ఉచిత బస్సు ప్రయాణం, మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చే ‘ఇందిరా మహిళా శక్తి’ పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, బొల్లరపు స్వప్న గిరిధర్, అరవ లక్ష్మీ, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, బడుగు పద్మ రాజేందర్, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, కోరుకంటి రాము, కూతురు శేఖర్, కమలుద్దిన్, రాజియోద్దీన్, అయూబ్ ఖాన్, సాయికిరణ్, డిఎంసీ సునీత, టీఎంసీ రజిత, సి. ఓ లు, మెప్మా సిబ్బంది, ఆర్ పి లు, పట్టణ సమాఖ్య ప్రతినిధులు మరియు మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రఘునాథ్ యాదవ్



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి మే 25

తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈరోజు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం నాకు ప్రత్యేకంగా అభినందనలు తెలపడమే కాకుండా, యాదవ సమాజ సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అమూల్యమైన సలహాలు, దిశానిర్దేశం చేశారు. యాదవ సోదరుల అభ్యున్నతి కోసం నా వంతుగా అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి హామీ ఇవ్వడం జరిగింది. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బృహత్తర బాధ్యతను అప్పగించిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన రఘునాథ్ యాదవ్ .

## ట్రాఫిక్ పోలీసులకు అండగా జిల్లా పోలీస్ శాఖ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 25

జగిత్యాలలో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్, వాటర్ ఫ్లాస్క్లు పంపిణీ చేశారు. ఎండల్లో విధులు నిర్వహించే సిబ్బంది డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సేవలో ఉన్న పోలీసుల ఆరోగ్యానికి శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

పాపన్నపేట, మే 25:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం అన్నారం గ్రామ సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు.... మండల పరిధి అన్నారం గ్రామ సమీపంలో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా జూదం ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3,490లనగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎక్కడైనా జూదం ఆడితే చట్ట పరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం

-వివో సంఘ భవనాలు ప్రారంభోత్సవం
-హాజరైన ఏఎంసీ చైర్మన్ కోమిరి శెట్టి
-విజయ తాహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఏపీఎం జయసుధ,



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 25

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, వివో సంఘభవనాల ప్రారంభోత్సవం నిర్వహించారు అందులో భాగంగా సోమవారం గంభీరావుపేట మండలంలోని నర్మలతో పాటు మండలంలోని మహిళా వివో సంఘ భవనాలు ప్రారంభోత్సవం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మండల కేంద్రంలో సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు అందులో భాగంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ఆన్లైన్ ద్వారా ఒకవైపు సంఘాలను ప్రారంభిస్తూ మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలకు మంజూరు ఇచ్చిన గ్రామాల్లో వివో సంఘ భవనాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించాలని ఆదేశాల మేరకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని వివరించారు సర్పంచులు స్థానిక మహిళ వివో అధ్యక్షులు సీసీలు ఏపిఎం లా ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మారుతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ తో పాటు, సీసీలు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామాజిపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మల్లన్న స్వామి బోనాల పండుగ

రాయికల్ మండల మే 25(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం మల్లికార్జున స్వామికి బోనాల పండుగ నిర్వహించారు. ఓగ్గుడోలు చప్పుల మధ్య,ఢమరుక మోతల నడుమ మల్లికార్జున స్వామి నామ స్మరణతో మహిళలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి,ఊరేగింపుగా బోనాలను తీసుకు వచ్చి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేసి,ఆలయం ముందు మల్లన్న పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివసత్తులు పునకాలతో మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గురు మల్లారెడ్డి,వేల్పుల చిన్న నర్సయ్య,వార్డు సభ్యులు గోనె విష్ణు యాదవ్,మర్రి తిరుపతి యాదవ్,ఎటామ్ గంగారెడ్డి యాదవ్,గోనె బుచ్చ న్న యాదవ్, వేల్పుల స్వామి యాదవ్,బోయిని నరేందర్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్, వేణు,మ్యకల రాజేష్, మహేష్, రాజం, కమలాకర్, తిరుపతి, భూమయ్య, మహేష్, యువ యాదవ యూత్, సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్
-ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 76

జగిత్యాల మే 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి





-అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 25

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2న జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేడుకలు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ, కుర్చీలు, ధ్వని వ్యవస్థ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖలు తమకు కేటాయి ంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సమ్మర్ క్యాంప్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 25



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ కేజీ టు పీజీ లో సమ్మర్ క్యాంప్ ను చేరాల లహరిక నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించగా ఆదివారం రోజున విజయవంతంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు లాహరిక నిఖిల్ తెలిపారు వారు మాట్లాడుతూ పిల్లల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం సృజనాత్మకత పెంపొంది ంచాలనే లక్ష్యంతో ఈ సమ్మర్ క్యాంప్ను నిర్వహించడం జరిగిందని ఈక్యాంప్లో యోగా, కరాటే, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించబడగా, గ్రామ ప్రజలు తల్లిదండ్రుల నుండి విశేష స్పందన ఎంతో సంతోషాన్ని కలిగించింది ఈ కార్యక్రమానికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తూ, మా ప్రయత్నానికి అండగా నిలిచిన స్థానిక శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కొండూరు రవీందర్ రావు కొండూరు సంకేత్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను క్యాంపు విజయవంతం సజావుగా జరిగేలా కృషి చేసిన వాలంటీర్లు, ట్రైనర్లు, సహకరించిన యువతకు ముఖ్యంగా ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ మండల కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహకారంతో ఇంత పెద్ద స్థాయిలో విజయవంతం కావడం జరిగింది ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ సానుకూల ఆలోచన పెంపొందించే లాగ ఉన్నాయ్ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు మీ అందరి ఆశీస్సులు సహకారం కోరుకుంటున్నానని తెలిపారు ఈ కార్యక్రమం లో గంభీరావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గాంధ్యడపు రాజు, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేరాల వెంకటస్వామి గౌడ్ పిట్ల బాబు, శనిగరం ఆనందం. మహిళా నాయకురాలు లక్కిరెడ్డి లతా రెడ్డి, సోషల్ మీడియా నాయకులు దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు ఆపేది, ధర్నాలు చేసేది బీఆర్ఎస్ నేతలే

-రైతుల పేరుతో రాజకీయం సిగ్గు చేటు

నంగునూరు, మే 25(తెలంగాణ పత్రిక):



ఒక్క పక్క కొనుగోళ్లు ఆపుతూ, మరో పక్క బీఆర్ఎస్ నాయకులు రైతుల పేరుతో ధర్నాలు చేస్తున్నారని పీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. ఖానాపూర్, మగ్ధుంపూర్, పాలమాకులలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఛైర్మన్లుగా ఉన్న పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు ఆపివేసి, రైతులను రెచ్చగొట్టి రోడ్లమీద ధర్నాలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంగునూరు, పాలమకుల పీఏసీఎస్ ఛైర్మన్లు వారి సిబ్బంది మిల్లర్లతో కుమ్మక్కై ఒక్క బస్తాకు అదనంగా మూడు కిలోల తరుగు పెడుతున్నారని విమర్శించారు. అదనంగా తూకం వేస్తేనే దిగుమతి చేసుకుంటామని, లేదంటే మిల్లులో స్థలం లేదని రైతులకు సిబ్బంది చెబుతున్నారని ఆరోపించారు. అదనపు తోకానికి రైతులు ఒప్పుకుంటే దిగుమతి చేపిస్తున్నారని, అంగీకరించని రైతులను తీవ్రంగా ఇబందులకు గురించేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఖానాపూర్లో లారీలు రాక ఇబ్బంది పడితే మిల్లర్ తో మాట్లాడి సమస్య పరిష్కరించారు. పాలమాకుల, నంగునూరు మగ్దుంపూర్ కొనుగోలు కేంద్రాలలోని సమస్యలను ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మండలం లోని అన్ని కేంద్రాలలో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని మంత్రి వివేక్ వెంకట స్వామి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారని యాదగిరి వివరించారు. ఫోన్ చేయగానే స్పందించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసిన ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, కాంగ్రెస్ పార్టీ నేతలు సందేబోయిన తిరుపతి, బసవరాజు రాములు, పంగ రాజశేఖరరెడ్డి, పాకాల భాస్కర్, ఎండీ ఎజాజ్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

-బీజేపీపై కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు మాట్లాడడం లేదు
-ధాన్యం, మక్కజొన్నల కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 25

కేంద్ర ప్రభుత్వంపెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనె తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు పట్టించుకోవడంలేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడి పెట్రోల్, డీజిల్ ధరల విషయం మాట్లాడలేదని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ మరియు పచ్చిమబెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిందని దీని అర్థం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చని మంత్రి అడ్లూరి అన్నారు. రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగాఉన్న బీఆర్ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డి లు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడం లేదని మంత్రి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి ధాన్యం కొనుగోలు, మక్కల కొనుగోలుపై లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న ఎఫ్ సీ ఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు.



ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్ట్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలతో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపాల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం రైతు సంక్షేమం కోసమే పాటుపడుతున్నాం







-ప్రతిపక్షాలన్నీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మాటలు.
-డబుల్ ఇంజన్ సర్కార్ రైతుల విషయములో విఫలం.
-20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన.
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 25 ( తెలంగాణ పత్రిక )

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో సోమవారం రోజున 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణం కోసం రూ. 14 కోట్ల 38 లక్షల నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావుతో కలిసి శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో ఎక్కడ కూడా గోదాముల నిర్మాణం చేపట్టలేదని మన ప్రాంతంలో వరి విపరీతంగా పండిందని, మొక్కజొన్నలు కూడా బాగా పంట వచ్చింది అన్నారు. వరి 50 నుంచి 60 బస్తాలు, మొక్కజొన్న 35 నుంచి 45 బస్తాల వరకు ఎకరాకు రైతులకు దిగుబడి వచ్చింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేసి నిలువ చేసుకునేందుకు గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో సరియైన గోదాములు లేక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు తోడ్పాటుతో 20 వేల మెట్రిక్ టన్నుల గోదామును నిర్మాణం చేసుకో బోతున్నాము అని అన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో ఇదే గ్రామంలో 14 వేల మెట్రిక్ టన్నుల గోదామును కూడా త్వరలో శంకుస్థాపన చేసుకుబోతున్నామని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత సంవత్సరం వేసంగి లో 1,92,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావడం జరిగింది అన్నారు. ఈ వేసంగి సీజన్లో రెండు లక్షల పైనే మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుంది అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గత వేసంగిలో నాలుగు లక్షల తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల వరి పండితే ఈ పెద్దపల్లి నియోజకవర్గంలోని రెండు సరాసరి లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు రావడం కారణంగా అధిక వరి మొక్కజొన్న పంటలు పండటం జరిగింది అని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఐదు లక్షల 40 వేల ఎకరాలకు ఎస్సారెస్పీ నీరు వస్తే అధికారుల లెక్కల ప్రకారం మన నియోజకవర్గానికి సుమారు లక్ష 30 వేల ఎకరాల వరకు నేరుగా ఎస్సారెస్పీ నీరు అందుతుంది అన్నారు. మానేరు, హుస్సేన్ మియా వాగు, చెరువులు, కుంటలు, బావులు ద్వారా మరో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా వరి పండేది పెద్దపల్లి నియోజకవర్గం అన్నారు. 2024 లో ఈ రాష్ట్రంలో 1000కోట్ల బోనస్ వస్తే పెద్దపల్లి నియోజగవర్గానికి 90 కోట్ల వరకు బోనస్ వచ్చిందని, ఈసారి కూడా సన్న వడ్లకు రాష్ట్రంలో 1740 కోట్ల బోనస్ వస్తే మన నియోజకవర్గంలోని రైతులకు 88 కోట్ల బోనస్ వచ్చింది అన్నారు. ఇందుకు నిదర్శనం మన నియోజకవర్గంలోనే ఎక్కువగా వరి పండిస్తున్నారు అన్నారు. పంట మార్పిడి జరిగినప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎమ్మెల్యేగా నేను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పిస్తూనే ఉన్నాము అన్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో పంట మార్పిడిలో భాగంగా 25 వేల ఎకరాల్లో మొక్కజొన్నలు వేయడం జరిగింది అన్నారు. దీంతో లక్షల టన్నుల మక్కలు పండినాయి అన్నారు. గత ప్రభుత్వంలో మార్క్ఫెడ్ ద్వారా మక్కలు కొన్న దాఖలాలు లేనే లేవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత క్వింటాలకు 2400 రూపాయల చొప్పున మక్కలు కొంటుంటే ప్రతిపక్ష నాయకులకు మింగుడు పడడం లేదు అన్నారు. పంటలు అధిక దిగుబడి రావడంతో పాటు ఎండలు బాగా ఉండడంతోపాటు హమాలీల కొరత కారణంగా, అయినా హమాలీలు రాత్రి 10 గంటల వరకు కష్టపడి పనిచేస్తున్నారు అన్నారు. ఈ ప్రతిపక్ష పార్టీలు బిజెపి,బి ఆర్ ఎస్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. రైతు గోస అంటున్న బిజెపి నాయకులు నరేంద్ర మోడీ వద్దకు పోయి గోసపడాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచినమని ప్రగల్బాలు పలుకుతున్నారే మక్కలు కొనరు, వారి ధాన్యం కూడా సరిగా తీసుకోరు అన్నారు. మహారాష్ట్ర , ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న అక్కడ పండించిన మొక్కజొన్న పంట అక్కడి రైతులు తెలంగాణకు తీసుకువచ్చి అమ్ముకుంటున్నారని అన్నారు. దీన్ని బట్టి రైతులు ఎక్కడ గోసపడుతున్నారు తెలంగాణలో ఉన్న బిజెపి నాయకులు ఆలోచన చేయాలి అన్నారు. పేపర్ మీద మద్దతు ధర పెంచినమంటారే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వరు అని అన్నారు. బిజెపి సెంటిమెంటు రాజకీయాలు తప్ప రైతులకు, కూలీలకు, ఎలాంటి ఉపయోగపడరు అన్నారు. మన నియోజకవర్గంలో వేసంగి, వానకాలం రెండు లక్షల పైనే మెట్రిక్ టన్నుల పంట వస్తుంది అన్నారు. పంటలు నిలువ చేసుకునేందుకు గోదాములు ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావు అని అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు తోడ్పాటుతో వచ్చే రెండున్నర సంవత్సరాలలో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములలో నిర్మించుకోబోతున్నామన్నారు. రైతులు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చెయ్యాలి అన్నారు. నేను మూడు ఎకరాలలో పామాయిల్ తోట త్వరలో పెట్టబోతున్నాను అన్నారు. మన నియోజకవర్గంలో 200 ఎకరాల్లోనే పామ్ ఆయిల్ తోటలు ఉన్నాయని సుమారు 2000 ఎకరాల వరకు పామాయిల్ తోటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. పామాయిల్ తో పాటు, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు కూరగాయలు, పప్పు దినుసులు, తదితర పంటలు వేసుకోవాలి అన్నారు. యూరియా విషయంలో స్వయంగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఎరువులు, రసాయనిక ఎరువులు కేంద్రమే ఇస్తుందని చెప్పడం జరిగింది అన్నారు. నరేంద్ర మోడీ ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు ఇవ్వడం జరుగుతుందని స్వయంగా మీ బీజేపీ ఎంపీ చెప్పడం జరిగిందని రైతు గోస అంటూ అక్కడక్కడ మొసలి కన్నీరు కార్చే బదులు ఈ రాష్ట్రంలోకు కేంద్రం నుంచి వచ్చే ఎరువులు, రసాయనిక ఎరువులు అధికంగా తీసుకురావాలని విజయరమణ రావు గారు బీజేపీ నాయకులకు సవాలు విసిరారు. చెరువులు కుంటల్లో నీరు తీయవద్దని రాబోయే వర్షాకాలంలో సరిగా వర్షాలు ఉండకుంటే రైతులకు ఇబ్బందులు ఉంటాయని ఆ గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు చెరువుల కుంటల్లో నీరు తీయకుండా చూసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు, మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కనబడుటలేదు

చేగుంట మే 25 (తెలంగాణ పత్రిక )



ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన దేశెట్టి కవిత భర్త గంగాధర్, వయసు 30 సం.లు, కులం.వడ్డెర, వృత్తి. కూలి పని గారు నిన్న తేదీ 24. 05.2026 నాడు ఉదయం అందాజా ఎనిమిది గంటలకు కూలి పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి మేడ్చల్ కు వెళ్లినది కానీ ఇప్పటి వరకు కవిత తిరిగి ఇంటికి రానందునా, కవిత బావ అయినా దేశెట్టి లక్ష్మణ్ తండ్రి మల్లయ్య వయసు 45 సం.లు, కులం.వడ్డెర వృత్తి.కూలి పని గారు ఫిర్యాదు మేరకు భిక్య నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనది.

## బీఆర్ఎస్ పార్టీ పీఏసీఎస్ ఛైర్మన్ల ద్వంద్వ వైఖరి తగదు

నంగునూరు, మే 25,(తెలంగాణ పత్రిక):

పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ఆపాలని చెప్పిన బీఆర్ఎస్ కు చెందిన పీఏసీఎస్ ఛైర్మన్లు రైతుల రాస్తారోకోలో పాల్గొనడం విడ్డూరంగా ఉందని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎం.డి. ఇమ్రాన్ ఒక ప్రకటనలో విమర్శించారు. మిల్లర్లతో కుమ్మక్కై తరుగు పేరుతో వేధిస్తున్న తమ సిబ్బందిపై చర్య తీసుకోకుండా రైతులను రెచ్చగొట్టి ధర్నా చేయించడం తగదన్నారు. హమాలీల కొరత వల్ల జరుగుతున్న జాప్యాన్ని అధిగమించడానికి బీహార్ కూలీలను ప్రభుత్వ అధికారులు రప్పించారని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చెయ్యడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని కోరారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన చేగుంట ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్



చేగుంట మే 25 (తెలంగాణ పత్రిక )

చేగుంట మండలం వడియారం గ్రామంలో పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం చేగుంట సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ పరిశీలించారు వారు మాట్లాడుతూ రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు రైస్ మిల్లులకు వెళ్లిన లారీని వెంటనే అన్లోడ్ చేసుకోవాలి సుమారు ఇక్కడ 3000 బస్తాల ధాన్యము ఉన్నది ఇంకా కాంట్రా కాని వారు కూడా ఉన్నారు త్వరగా అధికారులు స్పందించి రైస్ మిల్లులను ఉన్న లారీలు త్వరగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని అన్నారు ఇక్కడ రైతులు చాలా పడుతున్నారు అధికారులు స్పందించాలని కోరారు.

## అట్టహాసంగా మహిళా సమాఖ్య వివో భవన శంకుస్థాపన-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//మే 25:(తెలంగాణ పత్రిక):-





నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో మరియు దామరచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న విలేజ్ ఆర్గనైజేషన్ వి వో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి భూమిపూజ చేసి శంకుస్థాపన రాయిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలనే లక్ష్యంతోనే ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.. ఈ భవన నిర్మాణాన్ని వేగంగా, ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డ్ మెంబర్స్ మండల సమాఖ్య అధ్యక్షురాలు, మహిళా సంఘాల ప్రతినిధులు వి వో సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెళ్లేవారికి రైల్వేశాఖ
## అదిరిపోయే న్యూస్.. మరికొన్ని ప్రత్యేక రైళ్లు

-డీటైల్స్ ఇవే..



తెలంగాణ పత్రిక మే 25

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు భారీ శుభవార్త. రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను ప్రకటించింది. ఏపీ, తెలంగాణ నుంచి తిరుమలకు వెళ్లే భక్తులకు ఈ రైళ్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. సమ్మర్ హాలీడేస్ క్రమంలో రైల్వేశాఖ రద్దీని దృష్టిలో పెట్టుకుని స్పెషల్ సర్వీసులను తిప్పుతోంది. తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త. సమ్మర్ హాలీడేస్ కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. దీంతో తిరుపతి వెళ్లే రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలో తిరుపతికి రైల్వేశాఖ అనేక ప్రత్యేక రైళ్లను తిప్పుతోంది. అందులో భాగంగా తాజాగా మరికొన్ని కొత్త రైళ్లను ప్రకటించింది. ఏపీ, తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఇది శుభవార్తగా చెప్పవచ్చు. జూన్ 1వ తేదీ నుంచి కొత్త సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ కొత్త రైళ్ల వివరాల గురించి ఇప్పుడు చూద్దాం.జూన్ 1 నుంచి. తిరుపతి-రక్సల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు(17433/17434) జూన్ 1వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. ఇది ప్రతీ సోమవారం ఉదయం 8.15 గంటలకు తిరుపతిలో బయల్దేరుతుంది. రాత్రి 12.25 గంటలకు పెద్దపల్లి, రాత్రి ఒంటి గంటకు మంచిర్యాల, త1.54 గంటలకు కాగజ్ నగర్‌కు చేరుకుంటుందని రైల్వేశాఖ తెలిపింది. ఇక తిరుగు ప్రయాణంలో ఇది ప్రతీ గురువారం ఉదయం 3.15 గంటలకు రక్సల్‌లో బయల్దేరనుండగా.. మధ్యాహ్నం 1.44 గంటలకు కాగజ్ నగర్, 2.35 గంటలకు మంచిర్యాల, 2.58 గంటలకు పెద్దపల్లికి చేరుకుంటుంది. శనివారం ఉదయం 9.30 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. సికింద్రాబాద్, చర్లపల్లి, కాజీపేట, పెద్దపల్లి, లింగంపల్లి, వికారాబాద్, మంచిర్యాల, కాగజ్ నగర్, కడప, తాడిపత్రి, గుంతకల్లు, ఆదోని స్టేషన్లలో ఆగనుంది. అటు తిరుపతి వెళ్లేవారి కోసం మరికొన్ని రైళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. కరీంనగర్-తిరుపతి రైలు ప్రతి గురు, ఆదివారాల్లో సర్వీసులు అందిస్తోంది. ఇక నాందేడ్-తిరుపతి, నాందేడ్ -- ధర్మవరం -- నాందేడ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో ఉన్నాయి.

# తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం.. వారి రేషన్ కార్డు రద్దు..

తెలంగాణ పత్రిక మే 25



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుల అనర్హులను గుర్తిస్తోంది. అర్హత లేకపోయినా తప్పుడు వివరాలతో పొందినవారిని గుర్తించి కార్డు రద్దు చేస్తోంది. వీరిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఎక్కువమంది ఉన్నారు. అలాగే రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న వారిని కూడా గుర్తిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అనర్హులైనవారిని గుర్తించి రేషన్ కార్డు రద్దు చేస్తోంది. గత కొంతకాలంగా రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అందులో భాగంగా కొంతమంది ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు, అధిక జీతం పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డులను పొందినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. దీంతో వారి కార్డులను పౌరసరఫరాలశాఖ రద్దు చేస్తోంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారిస్తున్నారు. అనంతరం అనర్హులుగా తేలితే రద్దు చేస్తున్నారు. పరిమితికి మంచి భూమి ఉండటం, రూ.6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండటం, ఐటీ రిటర్న్ దాఖలు చేసేవారిని గుర్తించి అనర్హులుగా ప్రకటిస్తున్నారు.ప్రభుత్వ విచారణలో తేటతెల్లం.. ఇక అధిక జీతాలు పొందుతున్న ప్రైవేట్ ఉద్యోగులను కూడా గుర్తించి రేషన్ కార్డు కట్ చేస్తున్నారు. కొంతమంది తప్పుడు సమాచారంతో రేషన్ కార్డు పొంది ఇన్నాళ్లు ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. దీంతో వీరిని గుర్తించే ప్రక్రియను రేవంత్ సర్కార్ చేపట్టి అనర్హులను ఏరివేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలు చేసే కొంతమంది కూడా రేషన్ కార్డు పొంది ఉన్నారు. ఇక నెలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు జీతాలు పొందే సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా రేషన్ కార్డు కలిగి ఉన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కొంతమంది ఇప్పటివరకు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో కొనసాగడం వల్ల వారి వివరాలు తెలియలేదు. కానీ తల్లిదండ్రుల నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొంతమంది కార్డులు పొందారు. దీంతో వీరి వివరాలు ఇప్పుడు బహిర్గతం కావడంతో గుట్టు రట్టయింది. డేటా విశ్లేషణ, అధికారుల క్షేత్రస్థాయి పరిశీనలో వీళ్లు అనర్హులుగా ఉన్నట్లు బయటపడింది.

# మద్యం తాగి ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన యువకుడు

(తెలంగాణ పత్రిక) మే 25 జగిత్యాల పట్టణం



జగిత్యాల బస్ డిపో ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు ఎస్సై మల్లేశం ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా ఒక యువకుడు అతిగా మద్యం సేవించి పట్టుపడ్డాడు.ఆ యువకుడు పోలీసులకు సహకరించక, వారి విధులకు ఆటంకం కలిగించి న్యూసెన్స్ చేశాడు. ట్రాఫిక్ పోలీసులు ఎంత సముదాయించిన వినకపోవడంతో అతనిపై పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# EPFO యూపీఐ ద్వారా పీఎఫ్ డబ్బులు విత్ డ్రా.. బిగ్ అప్డేట్ ఇచ్చిన కేంద్రం

తెలంగాణ పత్రిక మే 25

త్వరలోనే ఈపీఎఫ్ఓ యూపీఐ సేవలను ప్రారంభించనుంది. దీంతో ఇక నుంచి ఖాతాదారులు సులువుగా పీఎఫ్ నగదును విత్ డ్రా చేసుకోవచ్చు. ప్రస్తుతం దీనిపై టెస్టింగ్ జరుగుతుండగా.. అనంతరం సేవలను ప్రారంభించనున్నారు. అయితే మీరు ఈ సేవల కోసం తప్పనిసరిగా ఐదు విషయాలు తెలుసుకోవాలిఈపీఎఫ్‌వో కీలక నిర్ణయం తీసుకుంది. యూపీఐ ద్వారా పీఎఫ్ నగదును విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని త్వరలో కల్పించనుంది. ఈ మేరకు ప్రస్తుతం ఇది టెస్టింగ్ దశలో ఉండగా.. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఇది పరీక్షల దశలో ఉందని, త్వరలోనే ప్రారంభిస్తామని ఇటీవల కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్సుసుఖ్ మాండవీయ కూడా ప్రకటించారు. ఈ ఫీచర్ కోసం దేశంలోని 7 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులు ఎదురుచూస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే సెకన్లలోనే సులువుగా పీఎఫ్ డబ్బులను విత్ డ్రా చేసుకోవచ్చు. అయితే ఈ సేవలను వినియోగించుకోవాలంటే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారు 5 వివరాలను అప్డేట్ చేసుకోవాలి. అప్పుడే ఎలాంటి అంతరాయం లేకుండా పీఎఫ్ నగదును విత్ డ్రా చేసుకోవచ్చు. అవేంటి అనేది ఇందులో చూద్దాం.యూఏఎన్ నెంబర్ యాక్టివేషన్ యూపీఐ ద్వారా పీఎఫ్ నగదును తీసుకోవాలంటే ముందుగా యూఏఎన్ నెంబర్ యాక్టివేట్ అయి ఉండాలి. ఇక పాస్‌వర్డ్ కూడా గుర్తించుకోవాలి.




చాలామంది పాస్‌వర్డ్‌లను మర్చిపోతుంటారు. అత్యవసరంగా డబ్బులు విత్ డ్రా చేసుకోవాలనుకునే సమయంలో త్వరగా ప్రాసెస్ అవ్వాలంటే ఈ రెండూ గుర్తుంచుకోవాలి. ఇక పీఎఫ్ ఖాతాతో లింక్ అయిన మీ మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్‌లు అందుకోవడానికి యాక్టివ్‌గా ఉండాలి. చాలామంది పాత మొబైల్ నెంబర్లను మార్చుకోరు. ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్లోకి వెళ్లి కొత్త మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలి ఆధార్, పాన్ వివరాలుఇక ఆధార్, పాన్ కార్డుల్లో ఉన్నట్లుగా ఈపీఎఫ్ఓ రికార్డుల్లో మీ పేరు, పుట్టిన తేదీ, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయా.. లేదా అనేది చెక్ చేసుకోవాలి. ఒక అక్షరం తేడా ఉన్నా ఈపీఎఫ్ఓ క్లెయిమ్స్ రిజెక్ట్ అయ్యే అవకాశముంటుంది. దీంతో పాన్ కార్డును ఈపీఎఫ్ఓ వెబ్ సైట్లో లింక్ చేసుకుని ఉండకపోతే టీడీఎస్ కట్ అవుతుంది. ఇక బ్యాంక్ అకౌంట్ వివరాలు మీ పేరు మీదే ఉండాలి. జాయింట్ అకౌంట్లు, క్లోజ్ అయిన అకౌంట్లు ఉంటే మార్చుకోండి. ఇక ప్రైమరీ యూపీఐ ఐటీ యాక్టివ్‌గా ఉంచుకోవాలి.

# అధిక ఉష్ణోగ్రతలతో గుండెపోటు ప్రమాదం పెరుగుతుందా

తెలంగాణ పత్రిక మే 25

ఇది తెలుసుకుంటే మీకే మంచిది..దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. అధిక వేడి నేరుగా గుండెపోటుకు కారణం కాకపోయినా.. గుండెపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక చెమటల వల్ల శరీరంలో నీరు, ఖనిజాలు తగ్గిపోవడంతో రక్తపోటు, హృదయ స్పందన రేటుపై ప్రభావం పడుతుందని చెబుతున్నారుఎండలు తారెత్తిస్తున్నాయి.. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు బాగా పెరుగు తున్నాయి.. దాదాపు అన్ని ప్రాంతాల్లో 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. దీనికి తోడు తీవ్రమైన వడగాలులు, ఉక్కపోతతో జనం విలవిలలాడుతున్నారు. అంతేకాకుండా.. వడదెబ్బతో పదుల సంఖ్యలో మరణిస్తున్నారు. వేడి, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఆరోగ్యానికి ప్రమాదకరం.. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడంతో ప్రజల ఆరోగ్యం గణనీయంగా క్షీణిస్తోందని రిపోర్ట్స్ చెబుతున్నాయి.. ఆసుపత్రులలో వడదెబ్బ, డీహైడ్రేషన్ కేసుల సంఖ్య నానాటికి పెరుగుతోంది.. అయితే పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వేడి గుండెపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతాయా? ఈ కాలంలో ముందు నుంచే గుండె జబ్బులు ఉన్నవారికి ప్రమాదం ఎక్కువగా ఉంటుందా? నిపుణులు ఏం చెబుతున్నారు.. అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాంఢిల్లీలోని రాజీవ్ గాంధీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ అజిత్ జైన్.. పెరుగుతున్న వేడి నేరుగా గుండెపోటుకు కారణం కానప్పటికీ, అది గుండెను ప్రభావితం చేయగలదని వివరించారు. ముఖ్యంగా, ముందు నుంచే గుండె జబ్బులు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వేడికి, గుండె జబ్బులకు మధ్య సంబంధం ఏమిటి? ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు, శరీరం తనను తాను చల్లగా ఉంచుకోవడానికి మరింత కష్టపడాల్సి వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. ఈ సమయంలో, శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి గుండె వేగంగా పనిచేయాల్సి ఉంటుంది. అధికంగా చెమట పట్టడం వల్ల శరీరంలో నీరు, అవసరమైన ఖనిజాలు నష్టపోతాయి.. ఇది రక్తపోటు -- హృదయ స్పందన రేటును ప్రభావితం చేస్తుంది. ఒక వ్యక్తి ఎక్కువ కాలం నిర్జలీకరణానికి గురైతే, కొన్ని సందర్భాల్లో రక్తం చిక్కబడటానికి కారణమై, గుండెను ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, ఇది గుండెపోటుకు కూడా కారణం కావచ్చు. రక్తం చిక్కబడటం వల్ల గుండె ధమనిలో రక్తం గడ్డ కట్టినప్పుడు ఇది జరుగుతుంది.పెరుగుతున్న వేడిలో అందరికీ గుండెపోటు వచ్చే ప్రమాదం లేదని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. ఒక వ్యక్తి తగినంత నీరు తాగుతూ, ఎండలో తక్కువ సమయం గడుపుతూ, అధిక రక్తపోటు లేకుండా, కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర లేకుండా ఉంటే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రోజంతా పుష్కలంగా నీరు త్రాగడం, తీవ్రమైన ఎండ, వేడిలో బయటకు వెళ్లకుండా ఉండటమే ఇక్కడ కీలకం.. అని జైన్ తెలిపారు.ఏ వ్యక్తులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు?..అధిక రక్తపోటు ఉన్న రోగులు ఏదైనా తీవ్రమైన గుండె జబ్బు వృద్ధులు ఎండలో ఎక్కువ సమయం గడిపే వ్యక్తులు గుండెపోటు వచ్చే ముందు కనిపించే లక్షణాలు..అకస్మాత్తుగా అధిక చెమటలు పట్టడం హృదయ స్పందన రేటు పెరిగడం తీవ్రమైన ఛాతీ నొప్పి ఊపిరి ఆడకపోవడం.




# తరుగు లేకుండా వడ్ల కొనుగోలు చేయాలి





-బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నాయి
-నంగునూరులో రైతుల రాస్తారోకో

నంగునూరు, మే 25(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేస్తూ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ బండపై నంగునూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు సోమవారం ధర్నా, రాస్తారోకోకు దిగారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వివేకానంద కూడలి లో రైతులు నంగునూరు, సిద్ధిపేట రహదారిపై చేసిన ఈ ధర్నాలో రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బస్తాలు మూడు కిలోల తరుగు పెట్టడానికి అంగీకరిస్తేనే ధాన్యం తూకం వేస్తామని నంగునూరు పీఏసీఎస్ అధికారులు అంటున్నారని రైతులు అవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని భీష్మించారు. రైతుల రాస్తారోకోతో రహదారిపై వాహనాలు నిలిచి పోయి ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నంగునూరులో రైతులు చేపట్టిన రాస్తారోకోలో నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రైతులు రాస్తారోకో చేపట్టిన విషయం తెలుసుకుని నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ రాస్తారోకో వద్దకు వెళ్ళి సంఘీభావం తెలిపి వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. అదే సమయంలో అటు వైపు వెళుతున్న నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి రాస్తారోకోను గమనించి రైతుల వద్దకు వెళ్లారు. బియ్యపు మిల్లుల యజమానులకు ఫోన్ చేసి తరుగు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. నంగునూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారులను సరి చేయాల్సిన ఛైర్మన్ రాస్తారోకో చేయడం ఏమిటని ఏఎంసీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ ను ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వాగ్వాదం ముదరక ముందే రాజగోపాలపేట ఎస్సై వివేక్ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఇరు వర్గాలను అక్కడి నుంచి పంపించారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని రైతులకు నచ్చజెప్పారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరిని రైతులు విమర్శించారు. రెండు పార్టీలు పరస్పర విమర్శలతో పబ్బం గడుపుతున్నాయని ధ్వజమెత్తారు. సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని దుయ్యబట్టారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తరుగు పేర్లతో వడ్లు కొనుగోలు ఆపివేయడం అన్యాయమని రైతులు వేణు, రజనీకర్ రెడ్డి వాపోయారు. మిల్లర్ల పేరుతో అధిక దోపిడీ చేస్తున్నారని ఆరోపంచారు. వెంటనే వడ్ల కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా గోనె సంచులు, జనప సుతిల్ దారం అందజేయాలని కోరారు. మిల్లర్ల పేర్లు చెప్పి ట్రాక్టర్ లోడుకు ఐదు బస్తాలు తరుగు కింద తీసివేయడం అన్యాయమని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143